# అభాగ్యులకు రూ.2,50,000 ఆర్థికసాయం చేసిన గోనుగుంట్ల

ధర్మవరం టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త


అభాగ్యులకు ఆర్థికసాయం చేస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

పలువురు అభాగ్యులకు రూ.2,50,000 లు ఆర్థికసాయం చేసి మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదుకున్నారు. గురువారం పట్టణంలో పర్యటించిన ఆయన 11 మంది నివాసాల వద్దకు వెళ్లి నగదు అందజేశారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుద్య కార్మికులు,అంగనవాడి ఉపాధ్యాయులు చేస్తున్న నిరసన శిబిరాలవద్దకు వెళ్ళి వారి సమస్యలను తెలుసుకుని మద్దతు తెలిపారు. అనంతరం కార్మికుల యూనియన్‌కు రూ.50వేలు, అంగనవాడీలకు లక్ష రూపాయల నగదు అందజేశారు. ముదిగుబ్బ మండలం మలకవేములలోని అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం నిర్వహణకు రూ.10వేలు ఇచ్చారు. పట్టణంలోని సత్యసాయి నగర్‌లో సుధాకర్ మరణంతో ఇబ్బందుల పాలైన కుటుంబాన్ని పరామర్శించి మృతుని భార్య నాగవేణికి రూ.10వేలు ఇచ్చారు. సిద్దయ్యగుట్టకు చెందిన రాప్తాడు రాముకు పక్షపాతం వ్యాధి సోకిన విషయం తెలుసుకున్న గోనుగుంట్ల ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించి వైద్య ఖర్చులకు రూ.10వేలు అందజేశారు. కురుబవీధికి చెందిన బెల్లం ఎల్లప్ప మృతితో కష్టాలపాలైన ఆ బాదిత కుటుంబానికి రూ.10 వేలు ఇచ్చి ఆదుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న లోనికోటకు చెందిన నల్లమ్మకు రూ.10 వేలు అందజేశారు. రోడ్డు ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న బోయవీధికి చెందిన సాయిని పరామర్శించి వైద్య ఖర్చులకు రూ.10వేలు ఇచ్చారు. గుండెపోటుతో మరణించిన మారుతీ నగర్‌కు చెందిన గురుప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు అందజేశారు. అనారోగ్యంతో మరణించిన కొత్తపేటకు చెందిన సునీల్ కుటుంబాన్ని ఓదార్చి రూ.10వేలు ఇచ్చారు. గూడ్స్‌షెడ్ కొట్టాలకు చెందిన నారాయణస్వామి యాదవ్ కూతురు మృతిచెందిన విషయం తెలుసుకుని ఆకుటుంబాన్ని ఓదార్చి రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా బాదితులు గోనుగుంట్ల దాతృత్వాన్ని ప్రశంసించారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి ఆర్థికసాయంతో ఆదుకునే గోనుగుంట్ల అభినందనీయుడని వారు కీర్తించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున గోనుగుంట్ల వర్గీయులు ఆయన వెంట ఉన్నారు.

# పాడిరైతులకు రాయితీపై గడ్డి విత్తనాలు

బత్తలపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త


రైతులకు విత్తనాలు అందజేస్తున్న ఏడి శ్రీనివాసులు

మండలంలోని పాడిరైతులకు పశుగ్రాస కొరత రాకుండా వుండేందుకు ప్రభుత్వం రాయితీపై గడ్డి విత్తనాలు అందిస్తోందని ప్రాంతీయ పశువైద్యశాల ఏడి శ్రీనివాసులు అన్నారు. గురువారం రైతులకు స్థానిక పశువైద్యశాలలో గడ్డివిత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల కోసం రాయితీపై రూ 23లకే కేజి విత్తనాలను అందిస్తోందన్నారు. గడ్డి విత్తనాలు కావాల్సిన రైతులు రూ. 115లు చెల్లించి 5కేజీల విత్తన ప్యాకెట్‌ను తీసుకోవాలన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాధారు పాసుపుస్తకం,ఆధార్ కార్డు నకలు తీసుకురావాలన్నారు. బోరుబావుల కింద వేసవిలో రైతులు పశుగ్రాసాన్ని పెంచుకోవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కందిపంటలో పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త


కందిపంటలో దిగుబడిని అంచనా వేస్తున్న అధికారులు

మండలంలోని అప్పరాచ్చెరువు గ్రామంలో కందిపంటలో అధికారులు పంటకోత ప్రయోగాలను నిర్వహించారు. గురువారం గ్రామంలోని 106, 1బి సర్వే నెంబరులో సాగు చేసిన కందిపంటలో 10 ఇంటు 10 పద్దతిలో ఏఎస్ఓ లక్ష్మినరసింహ శర్మ, వీహెచ్ఏ చరితలు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ పంటకోత దిగుబడిని ఓరియంటల్ ఇన్సూరెన్స్ జిల్లా కోఆర్డినేటర్ చంద్రమోహన్, రైతులు పాల్గొన్నారు.

# కోవిడ్ జాగ్రత్త తప్పని సరిగా పాటించండి

బత్తలపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

దేశంలో కొత్త కరోనా వేరియంట్ వ్యాప్తి చెందుతన్న నేపథ్యంలో మండలంలోని ప్రతిగ్రామంలోనూ కరోనాజాగ్రత్తలను అందరూ పాటించాలని తహశీల్దార్ యుగేశ్వరీదేవి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడతూ రాష్ట్రంలో కరోనా కేసులు ఎక్కువవుతున్నాయన్నారు. అనంతపురంలోనూ రెండుకేసులు రావడం తనను కలచివేసిందన్నారు. మండలంలో ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటిండంతో సాటు మాస్కు ధరించడం, శానిటైజర్ వాడడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యాలయాలలోనూ, రద్దీ ప్రదేశాలలోనూ దగ్గరగా నిలబడకుండా దూరం పాటించాలన్నారు. కోవిడ్‌న నిభందనలు తప్పని సరిగా పాటించినట్లయితే కరోనా వ్యాప్తిని అరికట్టిన వారమవుతామన్నారు.

# ర్యాలీతో హోరెత్తించిన అంగన్‌వాడీలు

అగళి, డిసెంబర్ 28 ప్రభాతవార్త


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గత 16 రోజులుగా అంగనవాడీ ఆయాలు కార్యకర్తలు రకరకాలుగా నిరసనలను వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గురువారం అగళి పుర వీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తక్కువ జీతం వచ్చే చిరుద్యోగులను వేదించడం ఎందుకని ప్రశ్నించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అంగన్వాడీ గోడును పట్టించుకునేవారు కరువయ్యారు.

# జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించండి

- తేదేపారాష్ట్ర కార్యదర్శి డా. శ్రీనివాస్‌మూర్తి

గుడిబండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త


మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీనివాసమూర్తి

ఉమ్మడి అనంతపురంజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని తక్షణమే నిర్వహించి కరువుపై చర్చించి కరువు నివారణ చర్యలు చేపట్టాల్సిందిగా ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ అధికార యంత్రాంగాన్ని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత నాలుగు నెలలుగా జడ్పి సర్వసభ్య సమావేశం నిర్వహించకుండా ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ అధికార యంత్రాంగం పంచాయితీరాజ్ చట్టాన్ని ఉల్లంఘిస్తోందని, ఏపి పంచాయితీ రాజ్ చట్టం సెక్షన్ 59 ప్రకారం ప్రతి 90 రోజులలోగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించాలని స్పష్టం చేశారు. తక్షణమే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఏ ర్పాటు చేసి కరువు ఉపశమన చర్యలు చేపట్టాల్సిందిగా జిల్లా పరిషత్ చైర్మన్‌ను, సీఈఓను తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# కేంద్రప్రభుత్వ సహకారంతో వికసిస్తున్న భారత్

- కేంద్ర ప్రభుత్వ సహకారంతో కోటి వరకు రుణం.. 20 లక్షలు సబ్సిడి - 12 రూపాయలకే భీమా సౌకర్యం

అగళి, డిసెంబర్ 28 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు, బిజెపి నాయకులు

వికసిత భారత్‌తో భారతదేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని బిజెపి సీనియర్ నాయకులు వీర చిక్కప్ప, జిల్లా బిజెపి నాయకురాలు విక్టోరియా అన్నారు. వికసిత భారత్ అనే కార్యక్రమాన్ని అగళి ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రవిప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇస్తున్న నిధులు, చేసిన అభివృద్ధి గురించి శాఖల వారీగా అవగాహన కల్పించడమే. పొదుపు గ్రూపులకు కిసాన్ డ్రోన్‌లను సబ్సిడి ధరలకు అందించిందని, ఏఓ శేఖర్‌నాయక్ అన్నారు. బిజెపినాయకురాలు విక్టోరియామాట్లాడుతూ..పిఎంకిసాన్ సమ్మాన్ యోజన కేంద్రం పేదలకు అందిస్తున్న గృహాలు సబ్సిడి రుణాలు యువత కోసం అందిస్తున్న పథకాలీ గురించి సబ్సిడి సిలెండర్ల గురించి వివరించారు. భీమా బ్యాంకులో ఖాతాలు ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 12 రూపాయలను తీసుకుని 5 లక్షల భీమాను వర్తింప చేస్తోందన్నారు. ఎసీ స, ఎస్టీ, బిసి మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం కోటి రూపాయల వరకు రుణాలను అందజేస్తోందని, అందులో 20 లక్షల వరకు సబ్సిడి వర్తింప చేస్తుందన్నారు. ఉపాధిహామీ పథకం కింద కూలీలు వలసలు పోకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఫారం పాండ్లను నిర్మించడంతోపాటు రైతుల పొలాలకు మట్టిని తోలడం, పండ్ల మొక్కల పెంపకం, పూలసాగులాంటి వాటిని రైతులకు ఉచితంగాఅందజేస్తోందని ఏపిఓశినప్ప అన్నారు.ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్ మాట్లాడుతూ.. అగళి పంచాయితీలో ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్ ఇవ్వడానికి 37 లక్షలతోపాటు మరో 13 లక్షలు మంజూరు అయ్యాయని వీటిని మహిళా సంఘాల ద్వారా పనులు చేయిస్తామన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా గడ్డి పెంపకం, బౌండరీ ట్రెంచ్‌లు, పూల మ ఒక్కలు మంజూరు చేస్తామని వాటి మెయింటెనెన్స్ కింద సంవత్సరానికి 26వేల రూపాయలు అందజేస్తామని తెలిపారు. ఒక రైతుకు అర ఎకరా పూల సాగు చేసుకోవచ్చు అన్నారు. మ ల్బరీ షెడ్ నిర్మాణానికి ఉపాధిహామీ కింద 3 లక్షలు, పట్టు పరిశ్రమ కింద 3 లక్షలు, రైతు కాంట్రిబ్యూషన్ 3 లక్షలతో క లిసి 9 లక్షలు మల్బరీ షెడ్ల నిర్మాణం చేపడుతామన్నారు. సుకన్య, సామాజిక భద్రత, జలజీవన్ మిషన్ లాంటి వాటిని గురించి సీనియర్ నాయకులు వీర చిక్కప్ప, బిజెపి నాయకురాలు విక్టోరియా వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ అరుణ్‌కుమార్, డాక్టర్ శివానంద, బిజెపి నాయకులు విక్టోరియా, చంద్ర, వీరచిక్కప్ప, కార్యదర్శి రంగనాథ్, ఈఓఆర్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్ష బాధ్యతలు స్వీకారం

అగళి, డిసెంబర్ 28 ప్రభాతవార్త


బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మాజీ సర్పంచు రాజన్నను కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఎంపిక చేసింది. అదే విధంగా అగళి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా లోకేష్‌ను ఎంపిక చేసింది. గురువారం రోజు వీరిద్దరూ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ చేతులు మీదుగా పదవీ బాధ్యతలు చేపట్టారు. సీడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, డిసిసి అధ్యక్షులు సుధాకర్, ఆశీస్సులతో ఈ పదవులు దక్కాయని, తమపై నమ్మకం ఉంచి ప్రజలు ఇచ్చిన వాటికి న్యాయం చేస్తామని వారు తెలిపారు.

# దుర్గం వైకాపా టికెట్ మెట్టు గోవిందరెడ్డికి.?

- దుర్గం వైకాపాలో కల్లోలం.?
- కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి.?
- వైకాపా బెస్టాఫ్-3లో గౌని ఉపేంద్రారెడ్డి.?

రాయదుర్గం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:


కాపు రామచంద్రారెడ్డి ఫైల్‌ఫోటో


మెట్టు గోవిందరెడ్డి ఫైల్‌ఫోటో...


గౌని ఉపేంద్రారెడ్డి ఫైల్‌ఫోటో..

రాయదుర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏపిసిసి చైర్మెన్ మెట్టు గోవిందరెడ్డికి టికెట్ ఖరారు చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతో దుర్గం వైకాపాలో కల్లోలం మొదలైంది. ఒకప్రక్క వైకాపాలో ఉన్న రెడ్డి సామాజిక వర్గం సంబరాలు చేసుకుంటుండగా మరో వర్గం మెట్టు గోవిందరెడ్డికి చెక్ పెట్టేందుకు సమయాత్తం అవుతోందని సమాచారం. ఇందులో భాగంగా వైకాపా టికెట్ రానందుకు ప్రత్యామ్నాయ మార్గంగా ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిణామాలతో వైయస్.షర్మిల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపడుతుందన్న ప్రచారం దాదాపు ఖరారు కావడంతో రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి రాయదుర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీ చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వైయస్ఆర్‌సిపిలో టికెట్ రానందున ఎమ్మెల్యే అనుచర వర్గంతో సంప్రదించి ఆదిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. రాయదుర్గం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పల్లేపల్లి గ్రామానికి చెందిన గౌని ఉపేంద్రారెడ్డి కూడా వైసిపి టికెట్ ఆశిస్సుండటంతో బెస్టఆఫ్-3లో మిగిలినట్లు పార్టీ వర్గాల సమాచారం. అంటే మెట్టుగోవిందరెడ్డి, తలారి రంగయ్య, గౌని ఉపేంద్రారెడ్డి ఈ ముగ్గురిలో ఎవరికో ఒక్కరికి రాయదుర్గం వైసిపి టికెట్ ఖరారు కావాల్సి ఉంది. అయితే గురువారం సాయంకాలం సమాచారం ప్రకారం మెట్టు గోవిందరెడ్డికే రాయదుర్గం వైసిపి టికెట్ ఖన్ఫామ్ అయినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో కాపు రామచంద్రారెడ్డి తీవ్ర మనస్తాపానికి గురైనట్లు, అనంతరం ప్రత్యామ్నయ మార్గాలు ఆలోచిస్తుండగా ఆంధ్రప్రదేశ్‌లో వైయస్ షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ తరుపున టికెట్ ఆశీస్తే ఎలావుంటుందన్న విషయాలను స్థానిక నాయకులతో కాపు రామచంద్రారెడ్డి చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. తాజా రాజకీయ పరిణామాలు ఎలా మారుతాయో, మరో రెండు రోజుల పాటు వేచి చూడాల్సివుంది..

**దుర్గం వైయస్ఆర్‌సిపి కల్లోలంతో టిడిపికి లాభా, నష్టమా?....**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాయదుర్గంలో వైసిపిలో ఏర్పడిన రాజకీయ కల్లోలంతో తెలుగుదేశం పార్టీ లాభమా, నష్టమా అన్న విషయాలపై స్థానిక నాయకులు చర్చించుకుంటున్నట్లు సమాచారం. మెట్టు గోవిందరెడ్డికి వైసిపి టికెట్ ఇస్తే కాపు రామచంద్రారెడ్డి కాంగ్రెస్‌పార్టీ తరుపున పోటీచేస్తే తెలుగుదేశం పార్టీకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నట్లు స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇద్దరు వైసిపి పార్టీ ప్రధాన అభ్యర్థులు ఒక్కరు వైసిపి తరుపున, మరొక్కరు కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తే తెలుగుదేశం పార్టీ లాభపడుతుందని పార్టీ వర్గాల సమాచారం.

# ఉరవకొండలో మౌళిక వసతుల మెరుగునకు రూ.కోట్ల వ్యయం..!

-రూ.40 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమిపూజలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త


సిమెంటు రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఉరవకొండ ప్రజలకు మౌళిక వసతులను మెరుగుపర్చడానికి కోట్ల రూపాయలను వ్యయం చేస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని 8వ వార్డు గుంతకల్లు ప్రధాన రహదారి మొదలు భగవాన్ రిక్రియేషన్ క్లబ్ వరకు (గ్యాస్ గోదాము రోడ్డు) 40 లక్షల రూపాయల నిధులతో నూతన సిమెంటు రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి ఆయన మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ యం.నరసిం హులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మలతో కలిసి గురువారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ రోడ్డు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకొని మేజర్ గ్రామ పంచాయతీతోపాటు మండల పరిషత్ నిధులను పట్టణంలో అధికంగా కేటాయించడం జరిగిందన్నారు. 2 కోట్ల రూపాయలకు పైపులకు నిధులతో చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులను మరో పక్షం రోజుల్లో పూర్తిచేసి ఇంటింటికీ కుళాయిలు ఇస్తామన్నారు. సర్పంచ్ మీనుగ లలిత మాట్లాడుతూ మండల ఎఫ్ఎఫ్సీ నుండి 10 లక్షల రూపాయలు డ్రైనేజీకు, పంచాయతీ సాధారణ నిధుల నుండి 15 లక్షలు, ఎఫ్ఎఫ్సీ నుండి మరో 15 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మించ డం జరుగుతోందన్నారు. రాయంపల్లి సర్కిల్‌లో ఈనెలాఖరులో హైమాస్కు లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందుకు సకరించిన ఎంపీపీ, మాజీ ఎంపీపీ, వార్డు సభ్యులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జి.వన్నప్ప, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, మండల ఇంజనీర్ కె.మధుసూదన్‌రావు, టౌన్ బ్యాంకు అధ్యక్షులు చంగల మహేష్, పీఏసీఎస్ అధ్యక్షులు వడ్ల షేక్షావలి, వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున, వేల్పుల వాసుదేవుడు, ఎంపీటీసీలు ఈడిగ ప్రసాద్, జి.వన్నూరుసాబ్, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, నాయకులు సాదు కుల్లాయిస్వామి, కురుబ ప్రకాష్, పచ్చి రవి, వడ్డే ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మకు పాడెకట్టి శవయాత్ర..!

-ప్రధాన కూడళిలో దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అంగన్‌వాడీలు

ఉరవకొండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త


పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వానికి దిష్టిబొమ్మకు పాడే కట్టి శవయాత్ర నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు


దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకొని అంగన్‌వాడీలను వారిస్తున్న ఏఎస్ఐ శ్రీశైలం

ఉరవకొండలో అంగన్‌వాడీలు రాష్ట్ర ప్రభుత్వంపై కన్నెర్ర చేశారు. జీతాల పెంపు, సుప్రీం కోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ అమలుచేసి వివిధ సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్‌వాడీలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాకపోవడంతో చర్చలు విఫలమవుతుండటంతో గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మకు పాడేకట్టి పట్టణంలో శవయాత్ర నిర్వహించి ప్రధాన కూడళిలో దగ్ధం చేశారు. అయితే ఆలస్యం అక్కడికి చేరుకున్న ఏఎస్ఐ శ్రీశైలం దిష్టిబొమ్మ దహనానికి మీకెవరు అనుమతిచ్చారంటూ అంగన్‌వా డీలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అడ్డుకునేందుకు విఫలయత్నం చేయగా అప్పటికే దిష్టిబొమ్మ కాలిపోయింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ తాము గొంతెమ్మ కోర్కెలు కోరడంలేదని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కంటే వేతనాలు పెంచి ఇతరత్రా సమస్యలను పరిష్కరించమని కోరుతున్నామన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మా గోడును పట్టించుకోవడంలేదన్నారు. తమ సమస్యల పరిష్కారానికి ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసులు, మండల కార్యదర్శి మధుసూదన్, నాయకులు జ్ఞానమూర్తి, శ్రీనివాసులు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

**స్పందించాలని సీయం జగన్‌కు పోస్టు కార్డులు :** తమ సమస్యలను పరిష్కరించడానికి స్పందించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్‌వాడీలు గురువారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పోస్టుకార్డులు పంపారు. సమ్మె శిబిరంలో పోస్టుకార్డులో తమ ఆవేదనను పొందుపర్చి మండల కాంప్లెక్స్ ఆవరణంలోని పోస్టుబాక్స్ వద్దకు ర్యాలీగా చేసుకొని పోస్టుకార్డులను అందులో వేశారు.

# కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న మండల అధ్యక్షులు నాగరాజు

గుడిబండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త


మండల అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందుకుంటున్న నాగరాజు

జిల్లా కేంద్రం పుట్టపర్తి పట్టణంలో కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల అధ్యక్షులు ఆర్.నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడిగా కాంతరాజు,జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడిగా వరదరాజులుకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అలాగే త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కెటి శ్రీధర్, కోటా సత్యం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉ పాధ్యక్షులు బాలాజీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జనజాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన సందేశాలు

పెనుకొండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం ఆధ్వర్యంలో జనజాగృతి పియు పెనుకొండ స్వచ్ఛంద సంస్థ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోడలపై హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహనా సందేశాలు రాయించారు. ఈ సందర్భంగా జన జాగృతి ప్రాజెక్ట్ డైరెక్టర్ బలరాం, ప్రాజెక్టు మేనేజర్ ఆంజినేయులు మాట్లాడుతూ.. ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యంగా హెచ్ఐవి ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో చెన్నేకొత్తపల్లి, పెనుకొండ, ప్రాంతాలలోని గోడలపై అవగాహన సందేశాలు రాయిస్తున్నామని వివరించారు.

# ఆముదం సాగులో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం..!

-ఐసీఆర్‌లో అభివృద్ధి చేసిన ఐసీహెచ్-5, 66 వంగడాలు సత్ఫలితాలనిస్తున్నాయి -ఎఫ్‌పీఓల సమావేశంలో ఐసీఆర్ హైదరాబాద్ సీనియర్ శాస్త్రవేత్త డా॥మంజునాథ్

ఉరవకొండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త


ఎఫ్‌పీఓలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఐసీఆర్ సీనియర్ శాస్త్రవేత్త డా॥మంజునాథ్

ఐసీఆర్ హైదరాబాద్‌లో ఉత్పత్తి చేసిన ఐసీహెచ్-5, ఐసీహెచ్-66 ఆముదం వంగడాలు రాయలసీమ ప్రాంతంలో వర్షాధారం కింద సాగులో సత్ఫలితాలనిస్తున్నాయని ఐసీఆర్ సీనియర్ శాస్త్రవేత్త డా॥మంజునాథ్ అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం రాయలసీమ అగ్రి ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎఫ్‌పీఓలకు అవగాహన కార్యక్రమం కంపెనీ సీఈఓ శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త డా॥మంజునాథ్ మాట్లాడుతూ ఐసీఆర్‌లో ఉత్పత్తి చేసిన ఆముదం, కుసుమలు, నువ్వులు, పొద్దుతిరుగుడులు రకాలు మంచి దిగుబడి నిస్తున్నాయన్నారు. ఎఫ్‌పీఓలు వీటి ద్వారా నూనె ఉత్పత్తి, విక్రయాలకు అవసరమైన శిక్షణ ఇస్తున్నామన్నారు. రాయలసీమ ప్రాంతంలో వేరుశెనగకు ప్రత్యామ్నాయంగా ఆముదంలోని నూతన వంగడం ఐసీహెచ్-5 హైబ్రీడ్ రకం మంచి ఫలితాలనిస్తోందని దీని ఉత్పత్తి, మార్కెటింగ్ బాధ్యతలను రాయలసీమ అగ్రి ప్రొడ్యూసర్ కంపెనీ తీసుకుందన్నారు. వర్షాభావాన్ని, చీడపీడలను తట్టుకొని సాధారణ ఆముదం రకాల కంటే 40శాతం అధిక దిగుబడినిస్తుందన్నారు. వర్షాధారం కింద 5 నుండి 6 నెలలు, నీటి వసతి కింద 7 నుండి 8 నెలలు వరకు పంట పెట్టుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఓల ప్రతినిధులు నిర్మలారెడ్డి, శ్రీనివాసులు, నరసింహమూర్తి, రాయలసీమ అగ్రి ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, యోగేశ్వరరెడ్డి, భీమిరెడ్డి, పాండురంగారెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, గోపి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంచి ప్రతిభ కనబర్చిన రొద్దం యువకులు

- ముఖ్య అతిథులుగా హాజరైన తహశీల్దారు చారి ఎంపిడిఓ

రొద్దం, డిసెంబర్ 28 ప్రభాతవార్త


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తహశీల్దారు అనంతాచారి

ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో రొద్దం యువకులు మంచి ప్రతిభ కనబర్చారు. ఒకటి రెండు మూడు సచివాలయాల్లో నమోదు చేసుకున్న క్రీడల్లో కార్యదర్శులు సురేష్ జనార్ధన్ ఆధ్వర్యంలో గురువారం షటిల్ కాక్ పోటీలు నిర్వహించారు. పోటీలలో పలుజట్లు తలపడగా విజేతలుగా నిలిచిన జట్టు సభ్యులను తహశీల్దారు అనంతచారి ఎంపిడిఓ వారిని అభినందించారు. గ్రామాల్లో ఇలాంటి క్రీడలు జరగడం ఇదే మొదటిసారి అని క్రీడాకారులు ప్రతిభ కనబరిస్తే డివిజన్‌స్థాయిలో జిల్లా స్థాయిలో గుర్తింపు వస్తుందని ఉత్సాహం ఉన్న యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఈటి మహేష్, డిప్యూటీ తహశీల్దారు ఖలీల్, విఆర్ఓ విఆర్ఏలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

రొద్దం, డిసెంబర్ 28 ప్రభాతవార్త


నూతన క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న మండల విద్యాధికారులు

మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏపిటిఎఫ్ 257 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇద్దరు ఎంఈఓలు ఆంజినేయులునాయక్, జయభాస్కర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ స్టేట్ కౌన్సిలర్‌కే మల్లికార్జున, డిస్ట్రిక్ట్ ఆడిట్ కమిటీ మెంబర్ కె.చంద్రశేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఎన్.ఆంజినేయులు మండల కార్యదర్శి ప్రధాన కార్యదర్శిచంద్రమౌళి ఆధ్వర్యంలో రమేష్‌బాబు, శ్రీనివాసులు, గో కుల్, లక్ష్మినారాయణ, తేజ, రాజశేఖర్, రమేష్, హరిలాల్‌నాయక్ ఎంటిఎస్ ఉపాధ్యాయులు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భగవద్గీత పోటీలలో మడకశిర విద్యార్థుల ప్రతిభ

మడకశిర టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త


టిటిడి దేవస్థానం నుంచి ప్రతమ, ద్వితీయ బహుమతులు అందుకున్న చిన్నారులు లహరి, ప్రణతి

స్థానంలో జరిగిన భగవద్గీత పోటీలలో మడకశిర ప్రాంతానికి చెందిన ఇద్దరు విద్యార్థులకు బహుమతులు సాధించడం జరిగింది. ఈ నెల 22వ తేదిన గీతా జయంతిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం వారు అనంతపురం జిల్లా కేంద్రంలో భగవద్గీత పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మడకశిర పట్టణంలోని మాత ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ప్రణతి, మండల పరిధిలోని ఆమిదాల గొంది ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న లహరిలు పాల్గొని భగవద్గీతను ఎలాంటి తప్పులు లేకుండా క్షుణ్ణంగా పట్టించి అక్కడ చదివి వినిపించడంలో ప్రణతికి ప్రథమ బహుమతి రాగా, లహరికి ద్వితీయ బహుమతి రావడం జరిగిందని వీరికి భగవద్గీతను నేర్పించిన గురువులు గీత వాణి, సునీతలు తెలియజేశారు. వీరిద్దరికి బహుమతులు సాధజంచడం పట్ల వారిని పలువురు మహిళలు అభినందించారు.

# నార్నాగేపల్లి హై స్కూల్ విద్యార్థి జాతీయ స్థాయి బేస్‌బాల్‌పోటీలకు ఎంపిక

రొద్దం, డిసెంబర్ 28 ప్రభాతవార్త


జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి

మండల పరిధి లోని నరనాగేపల్లి జడ్పి హైస్కూల్ కు చెందిన విద్యార్థిని బి.అక్షయ 9వ తరగతి నారనాగేపల్లి హైస్కూల్‌లో చదువుతున్నది. విద్యార్థి ఇటీవల జరిగినటువంటి రాష్ట్రస్థాయి పోటీలలో అనంతపురం జిల్లా నుంచి ఉత్తమ ప్రతిభను కనబర్చిన క్రీడాకారిని అదే విధంగా ఉత్తమ ప్రతిభను కనబర్చినందుకుగాను జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక కాబడింది. ఈ నెల రెండో తేదీ నుంచి ఐదో తేదీ వరకు జరిగే చత్తీస్‌ఘడ్ జాతీయ స్థాయి పోటీలు జరుగుతాయి. ఈ పోటీలలో ఈ విద్యార్థి పాల్గొనబోతున్నదని హెచ్ఎం రంగప్ప, పిఈటి మహేష్ అభినందించారు.

05ATP27_05ATP27.qxd 28-12-2023 PM 11:28 Page 1



# ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలసిన సంయుక్త కలెక్టర్


ఎస్‌పికి పుష్పగుచ్చం అందిస్తున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

పుట్టపర్తి,డిసెంబర్ 28, ప్రభాతవార్త
శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్‌వి మాధవ రెడ్డిని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల జిల్లా సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గురువారం ఎస్‌పి చాంబర్‌లో ఎస్‌పికి పుష్పగుచ్చం అందించి కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి సంయుక్త కలెక్టర్‌ను అభినందించి కొద్దిసేపు ముచ్చటించారు.

# జగనన్న ఎంపీ,ఎమ్మెల్యే సీట్లు ఎవరికి కేటాయించిన వారికే మా మద్దతు జడ్పిటిసి

- అధిష్టానం కేటాయించిన ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులను భారి మెజారిటితో గెలిపించడమే మా లక్ష్యం

- పాలే జయరాం నాయక్,జట్పిడిసి


జడ్పిటిసి పాలె జయరాం నియక్

గోరంట్ల,డిసెంబర్ 28,ప్రభాతవార్త:
అధిష్టానం హిందూపురం పార్టమెంట్,పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్తులుగా ఎవరికి సీట్లు కేటాయించిన భారి మెజార్టితో గెలిసిస్తామని గురువారం మండల జడ్పిటిసి,వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలే జయరాం నాయక్ తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం ఎవరికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన వారికి మా మద్దతు ఇస్తామని మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి టికెట్ ఎవకి కేటాయించినా అందరం కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా గెలిపించుకోని ముఖ్య మంత్రికి బహుమతిగా ఇస్తామన్నారు.వైసీపీ ప్రభుత్వం హయాంలో బడుగు బలహీన వర్గాలకు ,బీసీ,ఎస్టీ,ఎస్సీ వర్గాలకు సముచిత స్థానం కల్పించారని వైసిపి నాయకులు,కార్యకర్తలు వచ్చే ఎన్నికల్లో 175కి 175 సీట్లు గెలిపించాలని ఆయన కోరారు.ప్రతి ఒక్క వైసిపి నాయకుడు,కార్యకర్త ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అదేశాలను కచ్చితంగా అమలు చేయాలని మన నాయకుడు బాటలోనే మనం నడవాలని వచ్చే ఎన్నికల్లో పెనుకొండ ఎమ్మెల్యే గెలిపించి ముఖ్య మంత్రి జగనన్నకు బభుమతిగా ఇస్తామని ఆయన తెలిపారు.

# వైభవంగా సుంకులమ్మ ప్రతిష్ట

తాడిమర్రి, డిసెంబర్ 28 ప్రభాతవార్త
తాడిమర్రి గ్రామంలో గురువారం సుంకులమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. తాడిమర్రి నుంచి కునుకుంట్లకు వెళ్లే మార్గంలో కస్తూర్బా పాఠశాల సమీపంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గంగలకుంట కుటుంబ సభ్యులు నిర్వహించారు. తమ సొంత ఖర్చులతో ప్రతిష్టను నిర్వహించారు. పురాతన కాలం నాటి ఈ ప్రదేశంలో నూతన విగ్రహాన్ని అర్చకులు సంతోష్ శర్మ ప్రతిష్టించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి పలు రకాల పుష్పాలతో పూజలు నిర్వహించి మంగళ హారతి నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆహాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. ప్రతిష్ట కార్యక్రమంలో ఆదినారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఓబిరెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులు గంగలకుంట కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


ప్రతిష్ట అయిన సుంకులమ్మ దేవత విగ్రహం

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

తాడిమర్రి, డిసెంబర్ 28 ప్రభాతవార్త


క్రీడలను ప్రారంభిస్తున్న కన్వీనర్ మాధవరెడ్డి

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను గురువారం తాడిమర్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్ ఎల్‌ఐసి మాధవరెడ్డి ప్రారంభించారు. క్రీడలు నిర్వహించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సాహవంతులైన క్రీడాకారులను గుర్తించడానికి రాష్ట్రప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈ క్రీడల వల్ల క్రీడాకారుల్లో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించడం ద్వారా రాబోయే తరాల వారు క్రీడలను మరింత ప్రోత్సహిస్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలో గురువారం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా కన్వీనర్ బేల్దారి రామాంజినేయులు, తాడిమర్రి సర్పంచు బాలమ్మ, పెద్ద ఓబులేసు, ఎంఈఓ కృష్ణమోహన్, డ్రిల్ మాస్టర్ మహేష్, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులకు పెద్ద ఓబులేసు మాధవరెడ్డి క్రీడా సామాగ్రిని అందజేశారు.

# మైనర్‌బాలిక లైంగిక వేధింపుల కేసులో ముద్దాయికి జీవితకాల శిక్ష

- ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, డిసెంబర్ 28, ప్రభాతవార్త
మైనర్‌బాలికపై లైంగిక వేధింపుల కేసులో ముద్దాయికి జీవితకాల శిక్షపడినట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి తెలియజేశారు. ఎస్‌పి తెలిపిన మేరకు చిలమత్తూరు మండలం నల్లరాళ్ళపల్లి గ్రామానికి చెందిన ఒక మైనర్‌బాలికపై అదే గ్రామానికి చెందిన సి.శ్రీనివాసులు అనే వ్యక్తి బలత్కారం చేసేందుకు ప్రయత్నించగా, ఆ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలమత్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదైంది. దీంతో ముద్దాయిని 2023 ఫిబ్రవరిలో హిందూపురం డిఎస్‌పి యశ్వంత్ రిమాండ్‌కు పంపగా, కోర్టు విచారణ అనంతరం ముద్దాయి శ్రీనివాసులు చేసిన నేరం రుజువు కావడంతో గురువారం అనంతపురం ఫోక్సో స్పెషల్ జడ్జి రాజ్యలక్ష్మి ముద్దాయికి రూ.5 వేల జరిమాన, బాధిత బాలికకు రూ.5 లక్షల పరిహారం అందించే విధంగా తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఇదివరకే రూ.75 వేలు మంజూరు చేయడం జరిగిందని, కీలక కేసులో నిందితుడికి సరైన శిక్షపడేలా కోర్టుకు వెళ్ళి సాక్షులను ప్రవేశపెట్టడం తదితర విషయాలను పర్యవేక్షించిన డిఎస్‌పి , పబ్లిక్ ప్రాసిక్యూటర్ విద్యావతి, హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్, చిలమత్తూరు ఎస్ఐ గంగాధర్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ గురుస్వామిలను జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి అభినందించారు.

# అన్నదానానికి రూ.10 వేలు విరాళం

హిందూపురం టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త


విరాళం అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని బెంగుళూరులోరోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన కార్యక్రమానికి హిందూపురం జనసేన నాయకుడు చక్రవర్తి గురువారం 10 వేల రూపాయలను కమిటీ సభ్యులకు విరాళంగా అందచేశారు. ఈ సందర్బంగా చక్రవర్తి మాట్లాడుతూ అయ్యప్ప మాలదారణ భక్తులకు జరిగే నిత్యాన్నదాన కార్యక్రమంలో తాను కూడా భాగస్వామ్యం కావడం సంతోషంగా వుందని తెలిపారు. ఈ సందర్బంగా అన్నదాన కమిటీ సభ్యులు చక్రవర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాయం చేసే వరకు పోరాటం

హిందూపురం టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త


మానవహారం నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలపై జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె సందర్బంగా పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద మానవహారం, ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచాలని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమని హెచ్చరించారు.

# హైరిస్క్ గర్భవతులకు అందించాల్సిన సమగ్రసేవలపై శిక్షణ

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), డిసెంబర్ 28, ప్రభాతవార్త


ఆర్మాన్ యాప్ గురించి వివరిస్తున్న డిఎంహెచ్ఓ

జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లు, అర్బన్ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రుల్లో పని చేస్తున్న వైద్యాధికారులు, గైనకాలజిస్టలకు హై రిస్క్ గర్భవతులకు అందించాల్సిన సమగ్ర సేవలపై మూడురోజుల పాటు జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.గర్భం ధరించినప్పటి నుండి 9 నెలలు పూర్తయి కాన్పు అయ్యేవరకు హైరిస్క్ గర్భవతులకు అందించాల్సిన సేవలు, ఆవశ్యకత సేవలు, అందించడంలో వారి వారి బాధ్యత వంటి విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా గ్రామాలకు వెళ్ళి వైద్యాధికారులు, సిబ్బంది ప్రతి ఒక్క గర్భిణీని పరిశీలించి సేవలు అందించాలని, అవసరమైతే సమీప ఆసుపత్రులకు రెఫర్ చేయాలన్నారు. ప్రతి గర్భిణీకి నాలుగు హెల్త్ చెకప్‌లు అందులో రెండు, నాలుగవ చెకప్ వైద్యాధికారితో జరిగి ఉండాలనా న్నరు. నాణ్యమైన గర్భవతి పరీక్షలు, రక్తహీనత, హైపర్ టెన్షన్, గర్భసంబంధిత డయాబిటీస్, మూర్ఛ రోగం, కాన్పు తరువాత రక్తస్రావం, మొదలకు వాటిని ముందే గుర్తించి తగిన సేవలు సూచనలు, జాగ్రత్తలు ఇవ్వాలని సూచించారు. ఈ సేవలను ఆరోగ్య కార్యకర్తలు, వైద్యాధికారులు, స్పెషలిస్టు డాక్టర్ల స్థాయిలో అదే విధంగా అర్మాన్ యాప్ ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఐఓ డా.కృష్ణయ్య, డిటిసిఓ డా.తిప్పయ్య, డిబిసిపిఓ డా.అనూరాధ, డిఇఎంఓ బాబాఫక్రొద్దీన్, అర్మాన్ యాప్ పర్యవేక్షకుడు డా.కావ్యచందన, డా.శ్రీవాణి, ట్రనింగ్ డాక్టర్లు డా.మాధుర్య, కల్లుమద్ది పుష్పలత, దర్శనమలై తదితరులు పాల్గొన్నారు.

# బళ్లారిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాపన దినోత్సవం

బళ్లారి, డిసెంబర్28, ప్రభాతవార్త;


కాంగ్రెస్ పార్టీ 139వ సంస్థాపన దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ బావుటా ఎగురవేసినప్పటి దృశ్యం

బళ్లారి జిల్లా కాంగ్రెస్ సమితి కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు జి.ఎస్.మహ్మద్‌రఫిక్, బళ్లారి మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్పల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ 139వ సంస్థాపన దినోత్సవాన్ని ఘనంగా ఆచరించారు. కాంగ్రెస్ పార్టీని స్థాపించిన అలన్‌అక్టేవియన్ హోమ్, జాతిపిత మహాత్మాగాంధీల చిత్రపటాలకు పూలమాలలు వేసి కాంగ్రెస్ బావుటాను ఎగురవేయడం ద్వారా ఆచరించారు. కాంగ్రెస్ పార్టీ స్థాపన, అభివృద్ధికి శ్రమించిన మహా నాయకులందరికీ ఈ సందర్భంగా కాంగ్రెస్ పదాధికారులు గౌరవ వందనం చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ వహించిన పాత్ర, నాయకుల త్యాగ బలిదానాలను మాజీ ఎంపీ ఉగ్రప్ప ఈ సందర్భంలో వివరించారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర, పోరాటం, కార్యకర్తలు అందించిన సేవలు, దేశానికి చేసిన సేవల గురించి ఈ సందర్భంలో ఉగ్రప్ప వివరించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లుకంభ పంపాపతి, ఎల్.మారెన్న, ఎండీ గౌస్, యాళ్పి మేటీ దివాకర్‌గౌడ, జి.ఎస్.ఈరన్నగౌడ, మహానగరపాలికె సభ్యులు ముళ్లంగి నందీష్, ఎరుకల స్వామి, కె.తాయప్ప, డి.మొరార్జిరెడ్డి, షేక్ అఫక్‌హుసేన్, పి.మంజునాథ్, కేపీసీసీ వక్త వెంకటేష్‌హెగడే, నాయకులు బి.ఎం.పాటిల్, బి.ఎ.మల్లీశ్వరి, వెంకటలక్ష్మి, నారాయణ, లింగరాజ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల నుండి కనీస మద్దతు ధరతో కందులు కొనుగోలు

- జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా శ్రీసత్యసాయి జిల్లా నందు కందులను సాగు చేసిన రైతుల నుండి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.7000లతో కందులు కొనుగోలుచేసి, తిరిగి మరాడించి వాటిని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ గురువార ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో సుమారు 27,111 హెక్టార్లలో 21035 మంది రైతులు కంది పంటలను సాగు చేసి వ్యవసాయ శాఖ వారి ద్వారా ఈ క్రాప్ నమోదు చేయించుకోవడం జరిగిందన్నారు. రైతులు తాము పండించిన కందిపంటను ప్రభుత్వంకు అమ్మదలిస్తే సదరు రైతు భరోసా కేంద్రం నందు సంప్రదించి పంట అమ్మకానికి నమోదు చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల సంస్థ ద్వారా రైతులకు అదనపు ప్రయోజనాలు, అనగా గోని సంచులు, కళ్ళంలో సంచులు నింపి మరియు లోడింగ్ చేయడానికి అవసరమైన కూలీ చార్జీలను, రవాణ చార్జీలను కూడా అందే విధంగా చూస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వానికి అమ్మి కనీస మద్దతు ధరను పొందాలని కోరారు.

# కాంగ్రెస్‌కు పూర్వవైభవం తెద్దాం

-డిసిసి అధ్యక్షుడు సుధాకర్

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త


సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్‌పార్టీ ప్రముఖులు

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభం తీసుకువద్దామని, ఇందుకు ప్రతి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం పుట్టపర్తిలోని షాదీమహల్ నందు కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ, 139 సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ద్వారా నేటి అభివృద్ధి ఆ నాడు వారు నిర్మించిన నీటి ప్రాజెక్టులు, విద్యుత్ తయారీ కేంద్రాలు, బ్యాంకులజాతీయకరణతో పాటు నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ ప్రధానులుగా ఉంటూ దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. నియోజకవర్గం ఇన్‌చార్జ్ బాలాజీ మనోహర్ మాజీడిసిస అధ్యక్షులు కొటా సత్యంలు మాట్లాడుతూ, ప్రస్తుతం దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు. కష్టకాలంలో కూడా కార్యకర్తలు పార్టీకి అండగా నిలవడం హర్షించదగ్గ విషయమని, మనమందరంకష్టపడి పని చేస్తే మంచిరోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు. ఇటీవల కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు స్థాపించడం శుభపరిణామమని, అనంతరం జిల్లా, నియోకవర్గం, మండల స్థాయి కమిటీలలో ఎంపికైన నాయకులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్ట రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.టి.శ్రీధర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి అనితమ్మ, నాయకులు శ్యామ్ వాజ్, పట్టణ అధ్యక్షుడు పుట్ల గంగాద్రి, అశ్వర్థనారాయణ, ఆదిమూర్తి, పటాన్ గౌస్ బాషా, కొండకమర్ల బాబు, లక్ష్మినారాయణ రెడ్డి, మహబూబ్ బాషా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త


మోకాళ్ళపై నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు దృశ్యం

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని మున్సిపల్ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి గంగాధర్‌లు హెచ్చరించారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా కార్మికులు మోకాళ్ళపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరంవారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని, పారిశుద్ధ్య కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు పారిశుద్ధ్య పనులు చేస్తూ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు తన పాదయాత్రలో చెప్పిన మేరకు గౌరవ వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు పరచాలని, గ్రాడ్యుటీ ఇవ్వాలని, అవసరమైన పనిముట్లు అందజేయాలని, ప్రభుత్వ సంక్షేమపథకాలు వర్తింపజేయాలని, పదవివిరమణ అనంతరం తగిన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీవర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, ధర్మవరం మున్సిపాలిటీ యూనియన్ ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రసాద్, ఈ ఆందోళనకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలోపుట్టపర్తి మున్సిపాలిటీ యూనియన్‌నాయకులు గోవిందు,రామయ్య, పెద్దన్న, నరసింహులు, నాగార్జున పాల్గొన్నారు.

# రసవత్తరంగా పోలీస్ క్రీడలు

పుట్టపర్తి, డిసెంబర్ 28, ప్రభాతవార్త
పుట్టపర్తి పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించి పోలీస్ క్రీడలు రెండవ రోజైన గురువారం రసవత్తరంగా సాగాయి. జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న పోలీసులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొని తమ నైపుణ్యంతో ప్రతిభ చాటారు. గురువారం జరిగిన వాలీబాల్, కోకో, కబడ్డీ, షటిల్, 100 మీటర్ల పరుగుపందెం తదితర విభాగాలలో సెమీఫైనల్ పోటీలు నిర్వహించారు. గత వారం రోజుల నుండి పోలీస్ క్రీడలు ఎంతో ఉత్సాహంగా జరుగుతన్నాయి. ఇందులో జిల్లా నుండి ప్రతిభ కలిగిన పోలీస్ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.




పోలీస్ క్రీడాపోటీలలో పలు దృశ్యాలు

# మంత్రిని సన్మానించిన సుధాకర్

శెట్టూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త


మంత్రిని సన్మానిస్తున్న జిల్లా ఉపాధ్యక్షులు

శెట్టూరు మండల వాసి మిద్ది సుధాకర్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మిద్దె సుధాకర్‌కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్టమంత్రి కెవి ఉషాశ్రీ చరణ్ ఆశీస్సులతో జిల్లా క్రిస్టియన్ మైనార్టీ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఇందుకు కృతజ్ఞతగాను మంత్రి మండల పర్యటనకు వచ్చిన నిమిత్తం తమ స్వగృహానికి ఆహ్వానించి చిరు సత్కారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# అక్రమ మద్యంపై సెబ్ అధికారుల దాడులు

పుట్టపర్తి, డిసెంబర్ 28, ప్రభాతవార్త
జిల్లాలో అక్రమ మద్యంపై సెబ్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. తనకల్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ ఇరువురు ముద్దాయిల వద్ద నుండి 192 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. మడకశిర సెబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ముద్దాయి వద్ద నుండి 25 కర్ణాటక మద్యం పాకెట్లు, హిందూపురం సెబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ముద్దాయి వద్ద నుండి 75 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. అలాగే ధర్మవరం సెబ్ ఇన్‌స్పెక్టర్ ముదిగుబ్బ మండంలో 80 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.


పట్టుబడ్డ మద్యం పాకెట్లు చూపుతున్న సెబ్ అధికారులు

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం పార్టీ

- ఉన్నం వరలక్ష్మి

శెట్టూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త


సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మేము గ్రామాలలో తాగునీటి దగ్గర నుంచి, వీధిలైట్లు, సిసి రోడ్లు వేశాము వాటిని మేము చేశామని అని చెప్పగలం. మరి మంత్రి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ల పూర్తి కానుంది. ఎక్కడ ఏమి అభివృద్ధి చేశారో చెప్పగలరా.. అందుకే ఓటమి భయంతోనే వేరే నియోజకవర్గంలో పోటీ చేస్తానని చెబుతోందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి విమర్శించారు. పలు గ్రామాల్లో ఉన్నం వరలక్ష్మి ఈ సందర్భంగా టిడిపి విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

గుమ్మఘట్ట, డిసెంబర్ 28 ప్రభాతవార్త


రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దారు బ్రహ్మయ్య హాజరయ్యారని వారు తెలిపారు. మండల వ్యాప్తంగా దాదాపు 60 మంది యువకులు రక్తదానం చేసి రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా సర్టిఫికెట్లను పొందారు. అని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి కోనాపురం జీవీరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తహశీల్దారు బ్రహ్మయ్య డిప్యూటీ తహశీల్దారు రఘుబాబు, డాక్టర్ రమేష్ డిసిహెచ్ మురళీతోపాటు మండల స్థాయి అధికారులు, యువకులు పాల్గొన్నారు.

# ఏఐడీఎస్‌వోచే జనపర విద్యానీతి సమీక్ష నివేదిక విడుదల

**బళ్లారి, డిసెంబర్28, ప్రభాతవార్త;** రాష్ట్రంలో జనపర విద్యావిధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేస్తూ జరిపిన సమీక్షకు సంబంధించి నివేదికను నగరంలో ఏఐడీఎస్ఓ నాయకులు విడుదల చేశారు. ఏఐడీఎస్ఓ జిల్లా అధ్యక్షుడు కె.ఈరన్న పత్రికాగోష్టిలో మాట్లాడుతూ కర్ణాటకలోని 10 ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు,82 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, 12 ఇంజనీరింగ్ కాలేజీలు, 15 ప్రభుత్వ విద్యార్థి హాస్టళ్లతోపాటు సుమారు 23,120 మంది సమీక్షలో పాల్గొన్నారని తెలిపారు. విద్యావిధానంపై రాష్ట్రంలో జరిగిన అతిపెద్ద సమీక్ష ఇది అని, విద్యకు సంబంధించి పూర్తి ఆర్థిక బాధ్యతను ప్రభుత్వమే భరించాలన్నది కర్ణాటక ప్రజల డిమాండ్‌గా ఉన్నది, నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సును రద్దు చేయాలని వందలాది మంది విద్యార్థులు సమీక్షలో అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీల స్థాపన జరగాలని, సార్వజనిక విద్యావిధానం కాపాడుకునేందుకు పోరాటాలు పెంచాలని, ఎన్‌ఈపీ-2020ని వ్యతిరేకించేందుకు ముందుకొస్తామని సమీక్షలో తెలిపారన్నారు. ఉన్నత విద్యాసంస్థలను నిర్వహించేందుకు విద్యార్థుల నుంచి డొనేషన్లు స్వీకరించరాదని 97.71 శాతం మంది తెలపగా, నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సు అధ్యయనం వద్దని 83 శాతం మంది విద్యార్థులు అభిప్రాయాలు తెలిపినట్లు, తక్కువ హాజరుపేరిట ప్రభుత్వ స్కూళ్లను విలీనం చేయడం, మూసివేయడం తప్పు అని 99 శాతం విద్యార్థులు తెలపగా, ప్రభుత్వ విద్యాసంస్థలను నడిపేందుకు కార్పొరేట్ కంపెనీల వద్ద ధన సాయం పొందడం కూడా తప్పు అని 80 శాతం మంది అభిప్రాయపడినట్లు చెప్పారు. ఈ సందర్భంలో ఏఐడీఎస్ఓ జిల్లా కార్యదర్శి కంబలి మంజునాథ్, జిల్లా ఉపాధ్యక్షులుఎం.శాంతి, ఉమ, ప్రమోద్, కోశాధికారి అనుపమ, సభ్యులు హొన్నూరుస్వామి, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# ధర్మస్థల గ్రామాభివృద్ధి సంఘంచే రూ.230 కోట్ల రుణాలు

- యోజనా డైరెక్టర్ రోహితాక్ష

**బళ్లారి, డిసెంబర్28, ప్రభాతవార్త;** నగరంలోని శ్రీ క్షేత్ర ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన ద్వారా సుమారు రూ.230 కోట్లు రుణాలు పంపిణీ చేసినట్లు బళ్లారి జిల్లా యోజనా డైరెక్టర్ రోహితాక్ష తెలిపారు. బళ్లారి జిల్లా కార్యాలయంలో గురువారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన బళ్లారి జిల్లాలో సుమారు 16,630 శ్రీక్షేత్ర ధర్మస్థలగ్రామాభివృద్ధి యోజన సంఘాలు కార్యం నిర్వహిస్తున్నాయి. సుమారు 1.42 లక్షల మంది సభ్యులు సంఘంలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి వారం రూ.10 నుంచి రూ.20 వరకు సంఘానికి పొదుపు చేస్తున్నారు. వారి నుంచి సుమారు రూ.93 కోట్ల మేరకు డబ్బు జమ అయ్యిందని తెలిపారు. ప్రగతి నిధి యోజన కింద సుమారు రూ.230కోట్లు మేరకు బ్యాంకు ద్వారా రుణాలు పంపిణీ చేసినట్లు చిన్న, మధ్యతరగతి వర్గాలకు చెందిన చిరు వ్యాపారులతో మొదలుకొని వివిధ రంగాల్లో వ్యాపారాలు చేసుకుంటున్న వారికి, స్వసహాయ గ్రూపులకు రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వపు యోజనలను ఇంటింటికి చేర్చేందుకుగానూ 271 సీఎస్‌సీ సెంటర్‌లను జిల్లావ్యాప్తంగా ప్రారంభించినట్లు, 28 వేలు ఆయుష్మాన్‌కార్డులు, 11 వేలు ఈ-శ్రమ్ కార్డులు, 18,771 పాన్‌కార్డులను తమ ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన సంఘంచే ప్రజలకు పంపిణీ చేశామన్నారు. దీంతోపాటు జనజాగృతి కార్యక్రమాల కింద మద్యపాన రహిత సమాజ నిర్మాణం, స్వాస్థ సంకల్ప, శ్రద్ధాకేంద్ర స్వచ్ఛత తదితర కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు.

